# అవార్డులు: ఫిబ్రవరి- 2012

## డా॥ కె.అంజిరెడ్డికి 'ఏషియన్ వాయిస్' పత్రిక అవార్డు

హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ చైర్మన్ డాక్టర్ కె. అంజిరెడ్డికి బ్రిటన్ పత్రిక 'ఏషియన్ వాయిస్' అవార్డు లభించింది. ఈ అవార్డును ఫిబ్రవరి 23న లండన్‌లో బహుకరించారు. 2012కు ఏషియన్ వాయిస్ పొలిటికల్ అండ్ పబ్లిక్ లైఫ్ అవార్డుల్లో 'లైఫ్ టైం అచీవ్‌మెంట్ ఇన్ హెల్త్' అవార్డు అంజిరెడ్డికి దక్కింది.

## అనితా నార్రేకు సులభ్ ఇంటర్నేషనల్ అవార్డు

మధ్యప్రదేశ్‌కు చెందిన గిరిజన మహిళ అనితా నార్రేకు సులభ్ ఇంటర్నేషనల్ అవార్డు లభించింది. సులభ్ శానిటేషన్ అవార్డుతో పాటు ఆమెకు ₹ 5 లక్షల నగదు బహుకరిస్తారు. అత్తవారి ఇంట్లో మరుగుదొడ్డి లేదని ఇల్లు విడిచి వచ్చిన ఆమె ధైర్యానికి ఈ పురస్కారం దక్కింది. అనితా నార్రే ధైర్యం మరుగుదొడ్డి విప్లవానికి దారి తీసింది.

## 84వ ఆస్కార్ అవార్డుల్లో ఉత్తమ చిత్రంగా 'ది ఆర్టిస్ట్'

- 84వ వార్షిక అకాడెమీ అవార్డులు (ఆస్కార్) ఫిబ్రవరి 27న లాస్ ఏంజెల్స్‌లో ప్రదానం చేశారు.
- 83 ఏళ్ల తర్వాత మూకీ చిత్రం 'ది ఆర్టిస్ట్' ఉత్తమ చిత్రంగా ఎంపికవడంతో పాటు ఐదు అవార్డులు గెలుచుకుంది. 'హ్యూగో' చిత్రం కూడా ఐదు అవార్డులు గెలుచుకుంది.
- పాకిస్తాన్‌కు తొలిసారిగా లఘు చిత్రం 'సేవింగ్ ఫేస్'కు డాక్యుమెంటరీ విభాగంలో అవార్డు లభించింది.
- ఇరాన్ తొలిసారిగా విదేశీ చిత్రం విభాగంలో 'ఏ సపరేషన్' చిత్రానికి అవార్డు పొందింది.

### అవార్డు విజేతలు:

- **ఉత్తమ చిత్రం:** ది ఆర్టిస్ట్
- **ఉత్తమ దర్శకుడు:** మైకేల్ హజనవిసియస్ (చిత్రం–ది ఆర్టిస్ట్)
- **ఉత్తమ నటుడు:** జీన్ డుజార్డిన్ (చిత్రం–ది ఆర్టిస్ట్)
- **ఉత్తమ నటి:** మెరిల్ స్ట్రీప్ (చిత్రం– ది ఐరన్ లేడీ)
- **ఉత్తమ సహాయ నటుడు:** క్రిస్టోఫర్ ప్లమ్మర్ (చిత్రం–బిగినర్స్)
- **ఉత్తమ సహాయ నటి:** ఆక్టేవియా స్పెన్సర్ (చిత్రం–ది హెల్ప్)
- **యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్:** ర్యాంగో (దర్శకత్వం–గోర్‌వెర్బిన్స్కి)
- **సినిమాటోగ్రఫీ:** రాబర్ట్ రిచర్డ్‌సన్ (చిత్రం–హ్యూగో)

SAKSHI

- **ఉత్తమ విదేశీ చిత్రం:** ఎ సపరేషన్ (ఇరాన్)
- **సంగీతం (ఒరిజినల్ స్కోర్):** లుడోవిక్ బౌర్స్ (చిత్రం 'ది ఆర్టిస్ట్')
- **సంగీతం (ఒరిజినల్ సాంగ్):** మ్యాన్ ఆర్ మప్పెట్ (ది మప్పెట్స్)

## నోబెల్ బహుమతికి నామినేట్ అయిన సీడబ్ల్యూసీ స్వచ్ఛంద సంస్థ

బెంగళూరుకు చెందిన స్వచ్ఛంద సంస్థ 'కన్సర్న్డ్ ఫర్ వర్కింగ్ చిల్డ్రన్' (సీడబ్ల్యూసీ) 2012 నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ అయ్యిం ది. బాల కార్మికుల సంక్షేమం కోసం ఈ సంస్థ కృషి చేస్తోంది. దీనికి సంబంధించిన సమాచారాన్ని సీడబ్ల్యూసీ డైరక్టర్ నందనా రెడ్డికి నార్వే పార్లమెంటరీ నోబెల్ కమిటీ తెలియజేసింది.

## కలాం, హెగ్డేలకు ఎస్.ఆర్ జిందాల్ అవార్డు

ఎస్.ఆర్. జిందాల్ అవార్డుకు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, కర్ణాటక మాజీ లోకాయుక్త జస్టిస్ ఎన్. సంతోష్ హెగ్డేలు ఎంపికయ్యారు. శాస్త్ర సాంకేతిక రంగంలో చేసిన కృషికి కలాం, సామాజిక అభివృద్ధిలో సేవలకు హెగ్డేలను ఫిబ్రవరి 14న ఎంపిక చేసారు. మరో 25 మంది కూడా ఈ అవార్డుకు ఎంపికయ్యారు. సీతారామ్ జిందాల్ ఫౌండేషన్ ఎస్.ఆర్ జిందాల్ అవార్డును ఏర్పాటు చేసింది. విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో కృషి చేసిన వ్యక్తులు, సంస్థలకు ఈ అవార్డు బహూకరిస్తారు.

## షబ్నమ్ అస్థానాకు పబ్లిక్ రిలేషన్స్ అవార్డు

షబ్నమ్ అస్థానాకు పబ్లిక్ రిలేషన్స్ హాల్ ఆఫ్ ఫేమ్ అవార్డును ముంబైలో బహూకరించారు. ఆరో గ్లోబల్ పబ్లిక్ రిలేషన్స్ సదస్సు 2012లో షబ్నమ్‌కు ఈ అవార్డును ప్రదానం చేశారు. ది పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(పీఆర్‌సీఐ) సంస్థ.. పబ్లిక్ రిలేషన్స్ అవార్డును అందిస్తుంది. ఇది భారత అత్యున్నత పబ్లిక్ రిలేషన్స్ అవార్డు. షబ్నమ్ అస్థానా సీఆర్‌సీఐ, పూణె చాప్టర్ ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు.

## ఆర్. ఎస్. పవార్‌కు నాయుడమ్మ అవార్డు

డా. వై. నాయుడమ్మ అవార్డు 2011కు రాజేంద్రసింగ్ పవార్‌కు లభించింది. ఈ అవార్డును ఫిబ్రవరి 18న తెనాలిలో రాజేంద్రసింగ్‌కు బహూకరించారు. ది నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్కామ్) ఛైర్మన్‌గా ఉన్న రాజేంద్రసింగ్.. ఐటీ పరిశ్రమకు చేసిన సేవకుగాను ఈ అవార్డును బహూకరించారు.

## బెర్లిన్ చిత్రోత్సవ అవార్డులు

బెర్లిన్ చిత్రోత్సవాల అవార్డులను బెర్లిన్‌లో ఫిబ్రవరి 20న బహూకరించారు.

**ఉత్తమ చిత్రానికిచ్చే గోల్డెన్ బేర్ అవార్డు:** సీజర్ మస్ట్ డై (ఇటాలియన్ డాక్యుమెంటరీ)

**సిల్వర్ బేర్ అవార్డు:** జస్ట్ ది విండ్ (హంగేరి)

**ఉత్తమ నటుడు:** మైఖేల్ బోయ (రాయల్ అఫైర్)

**ఉత్తమ నటి:** రాచెల్ మవాంజా (వార్ విచ్)

**ఉత్తమ దర్శకుడు:** క్రిస్టియన్ పెట్జోల్డ్ (జర్మన్ చిత్రం-బార్బరా)

## అమర్త్యసేన్‌కు అమెరికా మెడల్

భారత్‌కు చెందిన నోబెల్ బహుమతి అవార్డు గ్రహీత అమర్త్యసేన్ అమెరికా నేషనల్ హ్యు మానిటీస్ మెడల్‌కు ఎంపికయ్యారు. ఆయన తో పాటు మరో ఎనిమిది మందికి ఈ మెడ ల్‌ను అమెరికా ప్రకటించింది. భారత పౌరస త్వంతో ఈ గౌరవం పొందిన మొదటి వ్యక్తి అమర్త్యసేన్. ఈ మెడల్ 1996 నుంచి 133 మందికి బహుకరించారు. అర్థశాస్త్రం(1998)లో నోబెల్ బహుమతి పొందిన అమర్త్య సేన్ థామస్ లాయంట్ యూనివర్సిటీ, హార్వార్డ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా ఉన్నారు.

## 2012 గ్రామీ అవార్డులు

2012 సంవత్సరానికి గ్రామీ అవార్డులు లాస్ ఏంజెల్స్‌లో ఫిబ్రవరి 13న ప్రదానం చేశారు. బ్రిటన్ గాయని అడెలెకు ఆరు అవార్డులు వచ్చాయి.

**ఆల్బమ్ ఆఫ్ ది ఇయర్ :** 21 (అడెలె)

**రికార్డ్ ఆఫ్ ది ఇయర్:** రోలింగ్ ఇన్ ద డీప్ (అడెలె)

**సాంగ్ ఆఫ్ ది ఇయర్ :** రోలింగ్ ఇన్ ద డీప్ (అడెలె, పాల్ ఎవర్త్)

**రాక్ ఆల్బమ్:** వేస్టింగ్ లైట్ (ఫూ ఫైటర్స్)

**రాక్ సాంగ్ :** ఒవాక్ (ఫూ ఫైటర్స్)

మొత్తం 75 కేటగిరీల్లో ఈ అవార్డులు అందచేశారు.

## 65వ బ్రిటిష్ అకాడమీ అవార్డులు

65వ బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ (బాఫ్టా) అవార్డులను లండన్‌లో ఫిబ్రవరి 13న బహుకరించారు.

**ఉత్తమ చిత్రం :** ది ఆర్టిస్ట్

**ఉత్తమ నటి :** మెరిల్ స్ట్రీప్ (ది ఐరన్ లేడీ)

**ఉత్తమ దర్శకుడు :** మైఖల్ హజనావిసికస్ (ది ఆర్టిస్ట్)

**ఉత్తమ బ్రిటిష్ చిత్రం :** టెంకర్ టైలర్ సోల్జర్ స్పై
**ఉత్తమ విదేశీ భాషా చిత్రం :** ది స్కిన్ ఐ లివ్ ఇన్ (స్పెయిన్)

## 2011 జి.డి. బిర్లా అవార్డు

ప్రముఖ బయోకెమిస్ట్ ప్రొఫెసర్ తపస్ కుమార్ కుండు 2011కు జి.డి. బిర్లా అవార్డుకు ఎంపికయ్యారు. తపస్ కుండు బెంగుళూరులోని జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ రీసెర్చ్‌లో పని చేస్తున్నారు. దేశంలో శాస్త్రీయ పరిశోధనలో విశిష్ట సేవలు అందిస్తున్న భారతీయ శాస్త్రవేత్తలకు ఈ అవార్డులు ప్రదానం చేస్తారు. ఈ అవార్డు కింద రూ. 1.50 లక్షల నగదు బహుకరిస్తారు. బిర్లా ఫౌండేషన్ 1991లో ఈ అవార్డును ఏర్పాటు చేసింది.

## రాజేంద్ర సింగ్‌కు నాయుడమ్మ పురస్కారం

విశ్వవిఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ యలవర్తి నాయుడమ్మ పేరిట శాస్త్ర, సాంకేతిక రంగ నిపుణులకిచ్చే నాయుడమ్మ అవార్డు 2011కు ప్రముఖ ఐటీ నిపుణుడు, సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ కంపెనీల(నాస్కామ్) జాతీయ సమాఖ్య అధ్యక్షుడు రాజేంద్రసింగ్ పవార్ ఎంపికయ్యారు. దేశ సమాచార సాంకేతిక రంగ విధాన రూపకల్పనలో పవార్ ప్రముఖ పాత్ర పోషించారు. ఈ పురస్కారాన్ని 1986లో తెనాలిలోని డాక్టర్ వై.నాయుడమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసింది.

## విజయనగరం జిల్లాకు జాతీయ అవార్డు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ) జాతీయ అవార్డు విజయనగరం జిల్లాకు దక్కింది. ఫిబ్రవరి 2న ఢిల్లీలో జరిగిన ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ సమ్మేళన్-2012లో ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ చేతుల మీదుగా కలెక్టర్ వీరబ్రహ్మయ్య ఈ అవార్డును అందుకున్నారు. ఈ పథకం అమల్లో రాష్ట్రంలోనే విజయనగరం మొదటి స్థానంలో నిలిచింది. నాందేడ్(మహారాష్ట్ర), నికోబార్(అండమాన్ అండ్ నికోబార్), నలంద(బీహార్), కోయంబత్తూరు (తమిళనాడు) జిల్లాలకు కూడా పురస్కారాలు దక్కాయి. ఈ పథకానికి సంబంధించి హర్యానా రోహతక్ జిల్లాలోని బైన్‌సూర్‌కలాన్ ఉత్తమ గ్రామపంచాయితీగా ఎంపికైంది.

## 2012 పద్మ అవార్డులు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం జనవరి 25న 109 మందికి 2012 సంవత్సరానికి 'పద్మ' అవార్డులను ప్రకటించింది. వీరిలో.. రెండో అత్యున్నత పౌరపురస్కారం 'పద్మ విభూషణ్'కు ఐదుగురు, 'పద్మ భూషణ్'కు 27 మంది, 'పద్మశ్రీ'కి 77 మంది ఎంపికయ్యారు. వివరాలు..